నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 21, మే 2024 8 పేజీలు




## ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



5లో...

# పరుగులు పెడుతున్న ప్రచారం



- సమీపిస్తున్న సమయం
- అభ్యర్థులు సుడిగాలి పర్యటన
- పట్టు సాధించే పనిలో కాంగ్రెస్
- గెలుపుపై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫోకస్
- సిట్టింగ్ స్థానం నిలుపుకునే ప్రయత్నంలో బీఆర్ఎస్
- నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని బీజేపి ప్రచారం

**ప్రభాతవార్త సూర్యాపేట:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీఉప ఎన్నికల పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని పరిగెత్తిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్,బీఆర్ఎస్, బీజేపి పార్టీలు ప్రచారాన్ని మరింత వేగవంతం చేశాయి. నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ గెలిపించాలని కోరుతున్నారు. ఈ నెల 27న పోలింగ్ జరగనున్నందున ప్రచారం తారా స్థాయికి చేరింది. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, బీజేపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిలు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలను చుట్టుముట్టి వస్తున్నారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టు సాధించే పనిలో నిమగ్నమైంది. సర్వశక్తులు వడ్డి గెలవాలనే ధీమాతో ముందుకు సాగుతుంది. ఈ క్రమంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంకట్‌రెడ్డిలు ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తీన్మార్ మల్లన్న గెలిపిచేందుకు కంకణం కట్టుకున్నారు.

2లో..

## తలో దారిలో నేతలు

# బీఆర్ఎస్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కుంపటి



**నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:** నల్గొండ, ఖమ్మం, వరంగల్ శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లో కొత్త పంచాయితీకి తెరలేపాయి. పార్టీ అభ్యర్థిగా వరంగల్ జిల్లాకు చెందిన ఏనుగు రాకేష్‌రెడ్డిని ఖరారు చేయడం నల్గొండ జిల్లా నాయకులకు ససేమిరా ఇష్టం లేనట్లు తెలుస్తోంది. ఆదినాయకత్వం ఒక విధంగా ఏకపక్షంగా అభ్యర్థిని ఖరారు చేసిందన్న భావనలో ఆ పార్టీ నల్గొండ జిల్లా నేతలు ఉన్నారు. దీని ప్రభావం ప్రస్తుత ఎన్నికల ప్రచారంపై పడుతోంది. మొన్నటి ఆసెంబ్లీ ఎన్నికల ముందటి వరకు భారతీయ జనతా పార్టీలో అధికార ప్రతినిధిగా ఉన్న ఏనుగు రాకేష్‌రెడ్డి, ఆ పార్టీ నుంచి హన్మకొండ టికెట్ లభించకపోవడంతో బీజేపి వీడి బీఆర్ఎస్‌లో చేరారు.

2లో...

# ప్రారంభమైన పత్తి విత్తనాల పరేషాన్

- ఎమ్మార్పీ కంటే రూ.600 అధికంగా విక్రయం
- చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు
- తూతూ మంత్రంగా తనిఖీలు
- పత్తి రైతులకు తప్పని తిప్పలు




**చింతపల్లి,ప్రభాతవార్త:** నకిలి విత్తనాలు, అధిక ధరలకు ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, నకిలీ పేరుతో వ్యాపారం చేసి రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని ప్రభుత్వం హెచ్చరిస్తుంటే..నాణ్యమైన పత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నల్లగొండ జిల్లా చింతపల్ల మండలంలో అధికంగా సాగు చేసే ప్రధాన పంటల్లో పత్తి పంట ఒకటి. వచ్చే వానాకాలం సీజన్‌కు సంబంధించి పత్తి విత్తనాలకు ప్రభుత్వం ధరను నిర్ణయించింది.దీంతో ప్రభుత్వం ప్రకటించిన ధరకే డీలర్లు రైతులకు పత్తి విత్తనాలు ఇవ్వాలి కానీ డిమాండ్‌ఉన్న పత్తి ప్యాకెట్లకు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరకు విక్రయిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపిస్తున్నారు.

2లో...

## ప్రపంచంలో అత్యంత శక్తివంతుడు నరేంద్ర మోదీ

- రోజుకు 37 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తూ చరిత్ర సృష్టించారు మోదీ
- పట్టభద్రులంతా బీజేపి వైపు ఉన్నారు
- మాజీ మంత్రి ఈటల రాజేందర్



8లో...

# పరుగులు పెడుతున్న ప్రచారం



మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించి పట్టభద్రులను ఏకం చేస్తున్నారు. పట్టభద్రులు కూడా పెద్ద సంఖ్యలో సమావేశాలకు హాజరవుతూ అభ్యర్డులు ఇస్తున్న హామీలను వింటున్నారు. కోదాడ, నల్గొండ, సూర్యపేట, నకిరేకల్, హుజుర్‌నగర్, మిర్యాలగూడ తదితర నియోజకవర్గాల్లో మంత్రులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అభ్యర్థి తీన్మార్ మల్లన్న వరుస సమావేశాలు నిర్వహించి పట్టభద్రులను చైతన్యపరుస్తున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓటమిపాలైన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ నుంచి పోటి చేస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఆయన గెలుపుకు శ్రమిస్తున్నారు. ఇది ఇలా ఉండగా టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి కూడా ప్రచారాన్ని వేగవంతం చేశారు. మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, తన్నీరు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డిలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.సోమవారం దేవరకొండలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మూడవసారి టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. పట్టభద్రులంతా టిఆర్ఎస్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఆదివారం మాజీ మంత్రి తారక రామారావు భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నాలుగో నెలలో కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఆగం చేసిందని తారక రామారావు అన్నారు.రుణమాఫీ చేయలేదని, కేసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలను రేవంత్‌రెడ్డి తన ఖాతాలో వేసుకున్నారని ఆరోపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో మాజీ మంత్రులతో పాటు, టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెఉడ్డి, గొంగడి సునీత, గాదరి కిషోర్‌కుమార్, భాస్కరరావు తదితరులు ప్రచారం చేస్తున్నారు. నిరుద్యోగభృతి ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలమైందని టిఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తూ పట్టబద్రులను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా రెండుసార్లు పట్భద్రుల





నియోజకవర్గంలో గులాబి జెండాను ఎగురవేసిన టిఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునే ప్రయత్నంలో టిఆర్ఎస్ ఉంది. ఒక బిజేపి కూడా గెలుపుపై దృష్టి సారించింది. ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ తదితర నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. నల్గొండ, మిర్యాలగూడ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని వారు హామీ ఇస్తున్నారు. సొమవారం ఈటెల రాజేందర్ హుజర్‌నగర్, కోదాడ నియోజకవర్గం పర్యటించారు. ప్రేమేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆరు నెలలుగా వైద్యశాఖాలో పనిచేసే అవుట్ సోర్సింగ్ సేవల ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం లేదని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ప్రమాణం చేసే స్థాయికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగజారారన్నారు. భారత రాష్ట్ర సమితికి ప్రాధాన్యత లేదని, అక్రమంగా సంపాదించిన సొమ్ముతో ఓట్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తుందని ప్రలోభాలకు లొంగకుండా పట్టభద్రులు బిజేపికి మద్దతు తెలిపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. యువతను ఆకర్షించే పనిలో బిజేపి హామీలను గుప్పిస్తుంది. ఏ మేరకు యువత బిజేపి వైపు తిరుగుతారో వేచి చూడాల్సిందే.పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్డులు, పార్టీ శ్రేణులు ప్రచార పర్వంలో మునిగిపోయారు. పట్టభద్రులు ఎవరికరో వేచి చూడాల్సిందే.

# ప్రారంభమైన పత్తి విత్తనాల పరేషాన్...

మొదటి పేజీ తరువాయి

అయితే ఇలాంటి పరిస్థితి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా అధికారులు మాత్రం మామూళ్ల మత్తులోనే వున్నారని, ఇప్పటికే వ్యవసాయంలో ఏటేటా ఖర్చులు పెరిగి అన్నదాతలు అవస్థలు పడుతుంటే ఇప్పుడు విత్తనాల అధిక ధరలు మరింత భారం కానుందని పలువురు రైతులు వాపోతున్నారు.ఐతే ఇంత జరుగుతున్నా సంబందిత అధికారులకు తెలియదా అంటే ఈ తతంగం అంతా వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి మండలంలోని ఫర్టిలైజర్స్,సీడ్స్ షాపులలో నాణ్యమైన పత్తి విత్తనాలు ఎమ్మార్పి ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తున్నా , మండల వ్యవసాయ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంపై మండలంలో సర్వనరతా చర్చనీయాంశం అయ్యింది.యుఎస్ 7067 సీడ్స్,యుఎస్ 4753,ప్రవధాన్ సీడ్స్ 8090, ఏఎక్స్ ఈపిఆర్‌సిహెచ్ 331 బి 2సీడ్స్,737 సీడ్స్,మైకో కంపెనీ దన్ దేవ్ సీడ్స్,4747?సీడ్స్,నూజివీడు నవనీత్ సీడ్స్,ఆధ్యాసీడ్స్, వేద కంపెనీ చంద్రగోల్డ్, ధర్మగోల్డ్ సీడ్స్ ఎమ్మార్పి ధరల కంటేఒక్కో ప్యాక్‌పై రూ.600 నుండి 800 వరకు అధికంగా గుంజుతున్నారని పోలీస్, వ్యవసాయ అధికారులు సమన్వయంతో మండలాల్లో విస్తృతంగా పర్యటించి నకిలి విత్తనాలు ,ఎరువుల షాపులను తనిఖి చేయాలని జిల్లా అధికారులకు ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల?ఆదేశాలను సైతం లెక్క చేయకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలనే సందిగ్ధంలో రైతులు?పడ్డారు.సీజన్ పరిస్థితులను అవకాశంగా తీసుకుని మండలంలో కొందరు ఫర్టిలైజర్స్ యజమానులు రైతులను దోపిడికి గురి చేస్తూ అధిక ధరలకు మందులను,విత్తనాలను అమ్ముతూ కోట్లకు పడగలెత్తుతున్నారని, ఇదేమిటని అడిగిన రైతును ఇష్టం అయితే తీసుకో,మాకు ఇష్టం వచ్చిన ధరలకు విక్రయిస్తామని అంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు అన్నదాతలకు అండగా నిలిచి చింతపల్లి మండలంలోని ఫర్టిలైజర్స్, సీడ్స్ షాపులలో విత్తనాలు అక్రమంగా నిల్వ చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**బొడ్డు మహేష్ గౌడ్ చింతపల్లి:**



మండలంలో పత్తి విత్తనాలు వివిద రాకల మందులు అధిక ధరలకు అమ్ముతున్నారు. వ్యవసాయ అధికారులకు తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. వారి స్వలాభం కోసం రైతులను ఇబ్బంది పెట్టడం బాధాకరం. జిల్లా అధికారులు స్పందించి అన్నదాతలకు న్యాయం చేయాలి.పంటకు సంబందించిన ఇన్సూరెన్స్ ప్రక్రియ సకాలంలో పూర్తిచేసి పంట నష్టం జరిగితే రైతుకు సకాలంలో పరిహారం చెల్లించే విదంగా చర్యలు తీసుకోవాలి

**మిడిదొడ్డి లక్ష్మయ్య ,కురంపల్లి గ్రామం**



సీజన్ పరిస్థితులను అవకాశంగా తీసుకొని మండలంలో కొందరు ఫర్టిలైజర్స్,సీడ్స్ అధిక ధరలకు అమ్ముతున్నారు. ఎంఆర్పి కంటే రూ.600 నుండి 800రూపాయలు అధికంగా బ్రాండెడ్ పత్తి విత్తనాలను అమ్ముతూ రైతులను మోసగిస్తు న్నారు. వ్యవసాయంలో ప్రతి యేటా ఖర్చులు పెరుగుతూ ఇబ్బందులు పడుతుంటే అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తోంది.

# బీఆర్ఎస్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కుంపటి

మొదటి పేజీ తరువాయి

ఆరు నెలలు తిరక్కుండానే బయటి పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి, పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్న వారిని పక్కన పెట్టడాన్ని పార్టీలోని ఓ వర్గం ఆక్షేపిస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ నాయకత్వం వరంగల్, నల్గొండ జిల్లాలుగా రెండు వర్గాలుగా విడిపోయినట్లు కనిపిస్తోంది.

### రాకేష్‌రెడ్డికి అనూహ్యంగా టికెట్...!

బీజేపీ వీడి బీఆర్ఎస్‌లో చేరిన ఏనుగు రాకేష్‌రెడ్డికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ అనూహ్యంగానే దక్కింది. జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి దగ్గరి వ్యక్తిగా పేరున్న రాకేష్‌రెడ్డికి టికెట్ దక్కడం వెనుక పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారని అంటున్నారు. శాసనమండలి పునరుద్దరణ తర్వాత ఇప్పటి వరకు ఈ నియోజకవర్గానికి నాలుగు పర్యాయాలు ఎన్నికలు జరిగితే అన్ని సార్లు బిఆర్ఎస్ విజయం సాధించింది. తొలి రెండు పర్యాయాలు కపిలవాయి దిలీప్‌కుమార్, ఆ తర్వాత రెండుసార్లు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలిచారు. జనగామ శాసన సభ్యునిగా ఎన్నికైనందున డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన ఎమ్మెల్సీ పదవి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో పోటి చేయడానికి ముందు నుంచి పార్టీలో కొనసాగిన నాయకులు ఆశలు పెట్టుకున్నారు. అయితే సీనియర్లను కాదని కేవలం ఆరు నెలల కిందటే పార్టీలోకి వచ్చిన రాకేష్‌రెడ్డికి టికెట్ దక్కడంతో నల్గొండ జిల్లాకు చెందిన నాయకులతో పాటు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదిపత్యాన్ని నిరసిస్తున్న వరంగల్ జిల్లాకు చెందిన నాయకులు సైతం సహాయ నిరాకరణ పాటిస్తున్నారు. ఈ నెల 27వ తేదిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంది. అంటే నిండా వారం రోజులు మాత్రమే గడువు మిగిలి ఉంది. దీంతో పట్టభద్రుల్లోకి వెళ్లి జోరుగా ప్రచారం చేయాల్సిన స్థానం ఆ ఊపు కనిపించడం లేదు. ఆదివారం నల్గొండ జిల్లాలో అభ్యర్థి ప్రచారం షురూ చేసిన ముఖ్య నాయకులు ఎవరూ హాజరు కాలేదు. అంతే కాకుండా ఆయా ఆసెంబ్లీ నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు సైతం అంటీ ముట్టనట్లున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### లోక్‌సభ ఎన్నికల ప్రభావం-ఎమ్మెల్సీ ఎన్నికపై పడుతోందా..?

ఇటీవలే ముగిసిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రభావం ఎమ్మెల్సీ ఎన్నికపై పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్ తర్వాత పార్టీ శ్రేణులు పూర్తిగా డీలా పడిపోయాయి. ఎక్కడా గెలిచే అవకాశాలు కనిపించకపోగా ఆ ఎన్నికల్లో అభ్యర్డులు మాజీ ఎమ్మెల్యేలను పెద్దగా పట్టించుకోలేదు. ప్రచార ఖర్చుల విషయంలోనూ వీరిలో కొంత అసంతృప్తి కనిపిస్తోంది. కింది స్థాయి కేడర్ పూర్తిగా చేతులు ఎత్తేసిన అభ్యర్డుల తీరుతో నిరాశకు గురయ్యారు. ఈ దశలో వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలోనూ మాజీ ఎమ్మెల్యేలు అంటీ ముంటనట్టుగానే వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. ఇక ఎమ్మెల్సీ టికెట్ విషయంలో అధిష్టానం తమ మాటను లెక్కచేయలేదని, కొత్తగా పార్టీలోకి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇచ్చారని కూడా కొంత దూరంగానే ఉంటున్నారు. ప్రధానంగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒక్కరే ఈ ఎన్నికను భుజాన వేసుకున్నారని, మిగిలిన నాయకులు ఆయన తీరుపై నిరసనతో పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. మొత్తంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక బీఆర్ఎస్‌లో కొత్త కుంపటి రాజేయగా, ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీ అభ్యర్థికి ఊపు లేకుండా పోయింది. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆదిపత్యపోరులో పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరు ఎలా ముగుస్తుందోనని పార్టీ శ్రేణులు సమాలోచనలు పడ్డారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల్లో గత మంత్రిగా పనిచేసిన జగదీష్‌రెడ్డి నామమాత్రంగానే పనిచేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# గొర్ల పంపిణీ కోసం కట్టిన డీడీ డబ్బులను వెంటనే చెల్లించాలి



నిడమనూరు, మే 20, ప్రభాతవార్త: గొర్ల పంపిణీ కోసం కట్టిన డీడీ డబ్బులను తిరిగి వెంటనే చెల్లించాలని మండలి యాదయ్య అన్నారు. సోమవారం నిడమనూరు మండలం రాజన్నగూడెం గ్రామస్తులు గొర్ల పంపిణీ కోసం కట్టిన డీడీ డబ్బులను చెల్లించాలని నల్లగొండలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్ల పంపిణీలో భాగంగా జిల్లా కలెక్టర్ పేరున దాదాపు 61 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరికి 42,750 రూపాయల చొప్పున డీడీలు కట్టామని పేర్కొన్నారు. డీడీలు కట్టి సుమారు 6 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు గొర్ల పంపిణీ జరగలేదన్నారు. ఈ డీడీలను మేము అప్పులు చేసి కట్టామని, వాటికి వడ్డీలు పెరిగి అధిక భారంగా మారిందని వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కట్టిన డీడీ డబ్బులను చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వం పంపిణీ ప్రారంభిస్తే తిరిగి చెల్లించమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిల్లి వెంకటయ్య, జంగిలి కృష్ణయ్య, మండలి సత్యనారాయణ, బొమ్ము రాముడు, జంగిలి నరసయ్య, మండలి వినోద్, కూరాకుల శ్రీను, పగడాల గణేష్ తదితరులు ఉన్నారు.

# వానాకాలం ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులు

**నడిగూడెం,మే20, ప్రభాతవార్త :** వానాకాలంలో సాగు ప్రణాళికను వ్యవసాయ శాఖ అధికారులు ఖరారు చేశారు. ఈ సారి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశిస్తుండడంతో అధికారులు సాగు ప్రణాళికలను సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 23 మండలాలలో ఏఏ పంటలు సాగు చేయాలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అందుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జీలుగు విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురుస్తాయని రైతులు ఆశిస్తున్నారు. ఇందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా వరి, పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, వేరుశెనగ, చెరుకు, మిర్చి, ఆయిల్‌పాం తోటలను సాగు చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ ఏడాది వానాకాలంలో జిల్లా వ్యాప్తంగా 4,65,500 ఎకరాలలో వరి సాగు లక్ష్యంగానిర్దేశించి అందుకు అనుగుణంగా 75,856 క్వింటాళ్ళ వరి విత్తనాలను అందుబాటులో ఉంచారు. పత్తి 90వేల ఎకరాల్లో సాగు లక్ష్యంగా నిర్ణయించారు. కంది 2,400ల ఎకరాల్లో సాగులక్ష్యంగా నిర్ణయించి 96 క్వింటాల విత్తనాలను సిద్ధంగా ఉంచారు. అదేవిధంగా యూరియా, డీఏపీ, ఎంవోపీ, కాంప్లెక్స్, ఎస్ఎస్‌పీ ఎరువులను అందుబాటులో ఉంచారు. రైతుల అవసరాలకు తగినట్లుగా 30,643 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట, నియోజకవర్గాల్లో రైతుల ఆసక్తి మేరకు పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల ఆఖరిలో రుతుపవనాలు ప్రవేశించనున్నందున దుక్కులు దున్నేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. ఈ ఏడాది వానాకాలంలో అదునులో వరినాట్లు వేసేందుకు రైతులు సమాయత్తం అవుతున్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

డిండి, మే 20,ప్రభాతవార్త: యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతోనే శారీరక ధారుఢ్యంతోపాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని యన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకు ఆయన క్రికెట్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా యాన మాట్లాడుతూ యన్‌యస్‌యుఐ ఎల్లవేళలా విద్యార్థులకు, యువతకు అందుబాటులో ఉంటుందని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూం సుమిత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు అవుట మల్లేష్, సీపీఐ నాయకులు గోవర్ధన్, పేమ్‌కుమార్, అడపాల రాంరెడ్డి, ముసిని సత్య,గోరేటి సోమయ్య,మహమ్మద్ వహీద్,షైక్ చాంద్, నక్క శ్రీను, ముడి శేఖం,మీసాల ప్రదీప్, ముడి విజయ్, శ్రీను,. హనుమంతు, అంబేద్కర్ యువజన సభ్యులు,చెరుకుపల్లి స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, మే 20,ప్రభాతవార్త



దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అయిటి పాముల గ్రామ పంచాయతీ పరిధిలోని రసూల్‌గూడెంలో జరిగిన గంగమ్మ తల్లి పండుగకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే వీరేశానికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తనవంతు సహాయం చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, సీనియర్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు, మాజీ సర్పంచి బెజవాడ సరోజనసైదులుగౌడ్, మాజీ ఉపసర్పంచి ముత్యాల లింగం, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# చెరువు అక్రమణకు గురికాకుండా చూడాలి

## -ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేత

అనంతగిరి ప్రభాతవార్త:



అనంతగిరి మండల పరిధిలోని వాయల సింగారంలో గల ఊర చెరువు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని ఆ గ్రామానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం సభ్యులు రైతులు మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందించారు. చెరువుపైనే 350 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని, అక్రమంగా చెరువులో మట్టి తవ్వి మునక భూములను పైకి లేఫి అక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఆక్రమణకు గురికాకుండా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే 150 ఎకరాల శికం భూమిలో చెరువు మట్టితో పూడ్చి నింపారని, చెరువు పైనే ఆధారపడి సేద్యం చేసుకుంటున్న రైతులకు భవిష్యత్తులో నీటి కష్టాలు ఎదురవుతాయని వారి దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులచే వెంటనే ఎఫ్‌టిఎల్ సర్వే చేయించి చెరువు చుట్టూ బౌండరీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వంగవీటి శ్రీనివాసరావు, పగిడి రామారావు, శీలం సైదులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ఆత్మకూర్ ఎస్,20మే,ప్రభాతవార్త:



మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో క్రేన్‌తో వ్యవసాయ బావి పూడిక తీస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది.గ్రామానికి చెందిన వరికుప్పల కనకయ్య కుమారుడు వరికుప్పల అఖిల్(19) తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ బావి వద్ద పూడిక తీస్తుండగా, ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి మృతి చెందాడు.తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు

# విద్యుత్ ఘాతంతో గేదె మృతి

ప్రభాతవార్త సూర్యపేట:




విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన సూర్యపేట మండల పరిధిలోని పిన్నాయిపాలెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం వీరబోయిన సైదులు తన గేదెను రోజు మాదిరిగానే మేతకు వదిలాడు.కాగా గేదె మేత మేసుకుంటూ వెళ్లా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పక్కన గల ట్రాన్స్ ఫర్ వద్దకు వెళ్లి మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్సా ఫర్‌కుగల ఎర్త్ వైరకు విద్యుత్ సరఫరా కాగా పాడిగేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.50వేలకు పైగా ఉంటుందని ప్రభుత్వం నష్టం పరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని రైతు వీరబోయిన సైదులు ప్రభుత్వాన్ని కోరారు.

# గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

## ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించే అవకాశం వస్తుంది

## కేతావత్ లాలు నాయక్

దేవరకొండ, మే 20, ప్రభాతవార్త:



వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ గ్రాడ్యుయేట్లకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ బిజెపి అధ్వర్యంలో ఇంటింటి ప్రచారంతో పాటు స్థానిక ఎల్ఐసి కార్యాలయం, ఎస్‌బిఐ బ్యాంకులో పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపుతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించబడుతాయని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అంకిరి నరసింహ, నేతాల వెంకటేష్, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, గంజి హరి, బోడ శ్రీశైలం, కొమ్ము వెంకటయ్య, జెపి, ఎర్ర బిక్షపతి, తదితరులు ఉన్నారు.

# వేతనాల పెంపుకుడిమాడ్

నడిగూడెం,మే20, ప్రభాతవార్త : గ్రామపంచాయతీల్లో పనిచేసే మల్టీ పర్పస్ కార్మికులకు వేతనాలను పెంచాలని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. నెలకు రూ.8,500లు వేతనం చెల్లిస్తుండడంతో వారికి ఏ మూలకు సరిపోవడం లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమవుతున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచకపోవడం అన్యాయమన్నారు. చాలి చాలని వేతనాలతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో ఆందోళన చేపట్టినప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా వారి ఇబ్బందులను గుర్తించి వేతనాలను రూ.25వేలకు పెంచాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం.. వసూళ్ళ పర్వంలో ముందంజ



పేరుకుపోయిన మురుగు నీరు

**రామన్నపేట, మే20 ప్రభాతవార్త**

“కాదేది అవినీతికి అనర్హం“ అన్న చందంగా మారింది ఇక్కడి గ్రామపంచాయితీ సిబ్బంది పనితీరు. రామన్నపేట పట్టణ గ్రామపంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి, కొంతమంది సిబ్బంది విచ్చలవిడిగా వసూళ్ళకు పాల్పడుతున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక పక్క పలు కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి మురికికూపాలుగా మారి ధుర్గంధం వ్యాపిస్తున్నా ఇక్కడి సిబ్బంది పట్టించుకున్న పాపానపోలేదు. కాగా ఎవరైనా స్దానికులు గ్రామపంచాయితీలో ఏ చిన్నపని ఉన్నా కార్యాలయానికి వెళితే పనిని బట్టి రేటును నిర్ణయించి మరీ ముక్కుపిండి వసూలు చేస్తున్నట్లు పలువురు బాదితులు ఆరోపిస్తున్నారు. బర్తు సర్టిఫికేట్‌ను పొందాలంటే 500రూపాయల నుండి 2000వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని, ఇదే కాకుండా అన్ని సరైన పత్రాలను జతచేయడంతో పాటు గ్రామపంచాయితీకి చెల్లించాల్సిన ఇంటిపన్ను, నల్లా బిల్లులను చెల్లించినట్లు పత్రాలను సమర్పించి యాజమాన్య దృవీకరణ పత్రం కోసం ధరఖాస్తు చేసుకుంటే 6000రూపాయల నుండి 10,000రూపాయల వరకు బలవతంగా వసూలు చేస్తున్నట్లు అనేక మంది బాదితులు వాపోతున్నారు. నూతనంగా ఇళ్ళు నిర్మించుకోవలంటే అన్ని విధాలుగా అర్హతలు ఉన్నా ఖచ్చితంగా గ్రామపంచాయితీ వారు నిర్ణయించిన మొత్తాన్ని సమర్పించుకోవాల్సిందే లేదంటే ఏదో ఒకసాకుతో వాటిని పెండింగ్‌లో పెట్టి వచ్చిన వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పలువురు స్దానికులు బాహటంగా ఆరోపిస్తున్నారు. ఇక పారిశుద్ధ్యం కోసం ఏర్పాటు చేసిన ట్రాక్టర్ మూడు నాలుగు రోజులైనా బయటికి తీయకున్నా పనులు కొసాగుతున్నట్లు సదరు వాహనానికి పోయిస్తున్నట్లు డీజిల్ ఖర్చును చూపిస్తూ బిల్లులను నమకూర్చుకుంటున్నట్లు ఇలాంటి అవినీతి పనులను సజావుగా సాగించడానికి ఇక్కడి కార్యదర్శి తన చుట్టూ నమ్మకం కలిగిన కొంతమంది సిబ్బందిని పెట్టుకుని చేయిస్తున్నాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వినవస్తున్నాయి. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్నట్లు సాకును చూపిస్తూ గత నెల రోజుల నుండి పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాదికారులు స్పందించి అవినీతి పట్ల విచారణ చేపట్టాలని, అలాగే పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లో పేరుకుపోయిన మురుగునీటిని, చెత్తా చెదారాన్ని శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని స్దానికులు కోరుతున్నారు.



ధుర్గంధంతో ఓ కాలనీలోని దృశ్యం

# నేడు మిర్యాలగూడకు కేటీఆర్ రాక

**మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు**



మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త : నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ఈనెల 21న సాయంత్రం 4గంటలకు రానున్నట్లు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గ సన్నాహాక సమావేశాన్ని పట్టణంలోని ఎస్‌విగార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కెటిఅర్‌తో పాటు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, అభ్యర్థి రాకేష్‌రెడ్డిలు పాల్గొంటారన్నారు. ఈ సమావేశానికి బిఅర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పట్టభద్రులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

# అధికారికంగా టీజి అమలు

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్**

**ప్రభాతవార్త సూర్యపేట:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై టిఎస్ బదులుగా టీజి అని అధికారికంగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు, ప్రభుత్వసంస్థలు, అధికారిక పత్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్ఫామ్ ఇతర అధికారిక సంప్రదింపుల్లో టీజీ అని తక్షణమే అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యలయాల ప్రధాన అధికారిక కమ్యూనికేషన్ అంతర్గతంగా, బహిర్గతంగా టీజి అని ఉపయోగించాలని టిజీగా నవీకరించి ప్రచురించిన సామాగ్రిని వినియోగించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అక్రమ రిజిస్ట్రేషన్‌లపై డిఎల్పీవో విచారణ



**గ్రామ పంచాయతీ రికార్డులు లేకపోవడంపై ఆగ్రహం**

**రికార్డులకు, రిజిస్ట్రేషన్‌లకు పొంతనలేదు**

**నెంబర్లను రెండు రోజుల్లో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు వెల్లడి**

**చండూరు, 20మే, ప్రభాతవార్త:** గత కొంత కాలం క్రితం చండూరు మున్సిపాలిటీలో తప్పుడు ద్రువీకరణ పత్రాలతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఇళ్ల స్థలాలను రైతు సేవా సహకాల సంఘం డైరెక్టర్ కట్ట భిక్షం ,సాగర్ గౌడ్‌లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిఎల్పీఓ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం విచారణ చేపట్టారు. తప్పుడు ధృవీకరణ పత్రాలు జారీ చేసిన కార్యదర్శి పూర్తి రికార్డులతో హాజరు కావాలని డిఎల్పీవో ఆదేశించనప్పటికీ ,ఎలాంటి రికార్డులు లేకుండా సమావేశానికి రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఎలాంటి ఆధారాలతో ధృవీకరణ పత్రాలు జారీ చేశారో వాటిని సమర్పించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అది గత 10 సంవత్సరాలుగా చండూరు గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్యదర్శుల వద్ద గ్రామ పంచాయతీకి సంబందించిన రికార్డులు లేకపోవడం పట్ల ఆసహనం వ్యక్తం చేశారు దీంతో ఇంకా ఏ స్థాయిలో అక్రమాలు జరిగాయో పరిశీలన చేయాలని జర్నలిస్టులు డిఎల్ దృష్టికి తీసుకుపోయారు. అనంతరం అక్రమార్కులు రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఖాళీ స్థలాన్ని ఆయన పరిశీలించారు. పత్రాలకు స్థలానికి ఎలాంటి సంబంధం లేకపోవడంతో తప్పు జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి విచారణ చేయగా, ఒకే రోజు 9 డాక్యుమెంట్‌లు రిజిస్ట్రేషన్ చేయడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ రోజు రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ లేకపోవడంతో ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ ఈ తప్పుడు ధరఖాస్తులు చేశారని నిర్ధారించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి ఇంటి నెంబర్లకు పొంతన లేకపోవడం పట్ల విచారణ అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.

# చెర్వుల్లో అక్రమ మట్టి తవ్వకాలు



**కలెక్టర్ ఉత్తర్వులు పట్టించుకోని అక్రమదారులు**

**బడా వ్యాపారుల వెంచర్లకు తరలింపు**

**రాత్రింబవళ్లు ఆగని దందా**

**చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు**

**పెన్‌పహాడ్, 20మే, ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతులు లేకుండానే మండలంలోని పలు చెరువుల్లో అక్రమ దారులు మట్టి తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మట్టిని తరలించాలంటే ముందస్తుగా పలు ప్రభుత్వ శాఖల అధికారుల పర్మిషన్ తీసుకోవాల్సి ఉండగా, అవి పట్టని అక్రమదారులు రాత్రింబవళ్లు మండలంలోని రెవెన్యూ కార్యాలయానికి సమీపంలో ఉన్న ముత్యాలమ్మ చెరువు నుండి మట్టిని తరలిస్తున్నారు. అదేవిదంగా లింగాల గ్రామంలోని ఊర చెరువు, బ్రహ్మదేవరకుంట నుండి సారవంతమైన మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మట్టిని తరలించే అక్రమ దారులు పరిమితికి మించి మట్టిని తరలిస్తుండగా, ఇటీవల జిల్లా కలెక్టర్ చెరువుల మట్టిని తరలించవద్దని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ,ఉత్తర్వులను కూడా లెక్క చేయకుండా అక్రమ మట్టి దందాకు పాల్పడుతున్నారు. వేసవికాలం కావడంతో చెరువుల్లో నీరు లేకుండా ఎండిపోవడంతో జెసిబి సహాయంతో తరలిస్తున్న ఈ మట్టికి జెసిబికి వంద రూపాయలు, ట్రాక్టర్ యజమానులకు 200 చొప్పున చెల్లిస్తూ బడా వ్యాపారులు వారి వెంచర్లను పూడ్చడం కోసం ,ఇటుక బట్టీల వ్యాపారులు ఇటుకలను తయారు చేయడం కోసం ఈ మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం. చెరువులో ఉన్న సారవంతమైన మట్టిని అక్రమంగా తరలించడమే కాకుండా రానున్న రోజుల్లో చేపల పెంపకానికి విఘాతం కలిగించే విదంగా పెద్ద పెద్ద గుంతలు చేసి ఈ మట్టిని తరలిస్తున్నట్లు పలువురు మత్స్యకారులు, రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ ,ఇరిగేషన్ ,మైనింగ్, పంచాయతీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఈ మట్టి దందాను ఆపి చెరువుల్లో సారవంతమైన భూమిని కాపాడాలని మత్స్యకారులు, రైతులు కోరుతున్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా మంత్రి కోమటిరెడ్డి

**తండ్రిని కోల్పోయిన పిల్లలకు అండగా నిలిచిన మంత్రి కోమటిరెడ్డి**

**తక్షణ సాయంగా -రూ.1.50లక్షలు అందజేత**



**మోత్కూర్ ప్రభాతవార్త:** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన దేవర శ్రీశైలం కుటుంబానికి తాను అండగా ఉంటానని, శ్రీశైలం పిల్లలు ఎంతవరకు చదివితే అంత వరకు తానే పూర్తిగా చదివిస్తానని ఆర్ అండ్ బీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. నిరుపేద అయిన శ్రీశైలం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా దిక్కుతోచని స్థితిలో ఉన్నా అతని భార్య మమత పిల్లలతో కలిసి మంత్రి వెంకట్ రెడ్డి సాయం కోసం సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి వెంకట్ రెడ్డి నివాసానికి వచ్చింది. అక్కడే ఉన్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వారిని మంత్రి వద్దకు తీసుకువెళ్లి ఆ కుటుంబ పరిస్థితి వివరించి చెప్పగా మంత్రి వెంకట్ రెడ్డి మమతను అక్కున చేర్చుకుని అధైర్య పడవద్దని, మీ కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ముగ్గురు పిల్లలు సానిక్షిత, అంజలి, అజయ్‌కుమార్‌లు ప్రయోజకులయ్యే వరకు చదివిస్తానన్నారు. కుటుంబ పోషణ కోసం తక్షణ సాయంగా రూ.1,50,000 అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి వెంకట్ రెడ్డికి మమత, పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుట్టం లక్ష్మీనర్సింహా రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, అలకుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త: నకిలీ విత్తనాలు అరికట్టడంలో డీలర్లు సహకరించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే హెచ్చరించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ హాలులో ఆయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్రతో కలిసి జిల్లాలోని విత్తన డీలర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీలర్లతో మాట్లాడుతూ.. విత్తన డీలర్లు రాబోయే వానకాలం సీజన్ సంబంధించి రైతాంగానికి నాణ్యతతో కూడిన విత్తనాలు అమ్మాలని, రైతులు నష్టపోకుండా, నకిలీ విత్తనాలు బారిన పడకుండా డీలర్లు సహకరించాలని, అమ్మకాలకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని, ఎంఆర్‌పి రేట్లకంటే ఎక్కువ అమ్మకూడదని, లేబుల్ లేకుండా అమ్మకూడదని సూచించారు. అనుమతి లేని విత్తనాలు, నకిలీ విత్తనాలు మార్కెట్‌లోనికి రాకుండా నివారించేందుకు నాలుగు మండలాలకు ఒకటి చొప్పున 4 టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ౖతి టీములో ఒక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఇద్దరు అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఇద్దరు పోలీస్ అధికారులు ంటారని, ఎరువులు, విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తారని, లైసెన్సు లేకుండా విత్తనాలు అమ్మినా, మధ్య దళారులు విత్తనాలు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెచ్‌టి కాటన్(కలుపు మందును తట్టుకునే ఒక రకం) విత్తనాలకు మన దేశంలో అనుమతి లేదని, అమ్మితే పిడి యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని, అలాగే లూజ్ విత్తనాలు, ఎక్స్పైరీ దాటిన విత్తనాలు అమ్మినా చర్యలు ఉంటాయని తెలిపారు. డీలర్లు తమ షాపులలో రిజిష్టర్లు, బిల్స్ సరిగా నిర్వహించాలని, నిఘా బృందాలకు చూపించాలని, రైతులకు కులాంటి ఇబ్బందులు కలుగకుండా విత్తనాలు, ఎరువులు అమ్మాలని, ఇ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరుగాలని సూచించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నకిలీ విత్తనాల ద్వారా వచ్చే లాభాలను వివరించాలని, వ్యవసాయ అధికారులు జర్మినేషన్ వస్తుందా లేదా తెలుసుకోవడానికి నాణ్యతా పరీక్షల కోసం విత్తన శాంపుల్స్ హైదరాబాదు రాజేంద్రనగర్ విత్తన పరీక్షా కేంద్రానికి పంపాలని



సూచించారు. డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్రా మాట్లాడుతూ.. డీలర్లందరూ వ్యవసాయ, పోలీస్ శాఖలకు సహకరించాలని, రైతులకు మేలు చేయాలని అన్నారు. ముఖ్యంగా చట్టం గురించి అందరూ తెలుసు కోవాలని, విత్తనాలు అక్రమంగా స్టోర్ చేసినా, రవాణా చేసినా, లూజుగా అమ్మినా జరిమానాతో పాటు శిక్షకు కూడా గురికావాల్సి వస్తుందని, ప్రతి ఏడాది రాచకొండ పరిధిలో రైతులను మోసం చేస్తున్న వారిపై పిడి యాక్ట్ ద్వారా శిక్షించడం జరిగిందని, నకిలీ విత్తనాలపై నిఘా పెట్టాడం జరిగిందని తెలిపారు. ఎవరైనా రైతులను మోసం చేస్తున్న విషయం తెలిస్తే పోలీస్ శాఖకు టోల్ ఫ్రీ ద్వారా తెలుపాలని, తద్వారా రైతులకు మేలు చేసిన వారవుతారని డీలర్లను కోరారు. సీడ్ సరిగా లేక రైతులకు పంట దిగుబడి సరిగా రాకపోతే కూడా పంట పరిశీలించి అమ్మిన వారిపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని, డీలర్లు అందరూ ప్రభుత్వం సూచించిన బ్రాండెడ్ విత్తనాలని అమ్మాలని, రైతు క్షేమం కోసం అందరూ సహకరించాలని కోరారు. జిల్లాలోని నేషనల్ హైవేలపై నకిలీ విత్తన రవాణా జరగకుండా నిఘా పెట్టడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు దేవీసింగ్, పద్మావతి, వెంకటేశ్వర్లు, నీలిమ, జిల్లా విత్తన డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు బజ్జూరి రవి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రమావత్ కనిలాలు మృతి బాధాకరం



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు



## ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలంటూ గ్రాడ్యుయేట్లకు పిలుపు

**దేవరకొండ, మే 20, ప్రభాతవార్త:** దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి మాజీ సర్పంచ్ రమావత్ కనిలాల్ మృతి బాధకరమని భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నివాసంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రవీంద్ర కుమార్ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని, మేధావులంతా ఆలోచించి ప్రశ్నించే గొంతు బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు హరీష్‌రావు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్యారంటీలు అమలు విషయంలో మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ పార్టీని లేపాలన్నారు. 100 రోజులు పోయి 180 రోజులు వచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదన్నారు. 10ఏళ్ళ బిజెపి పాలనలో నిరుద్యోగత, పేదరికం పెరిగిందన్నారు. ధాన్యం తడిచిపోయి మొలకెత్తిని కొనే దిక్కు లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతుల కళ్ళల్లో కన్నీళ్ళు చూసే పరిస్థితి వచ్చింది అన్నారు. కాంగ్రెస్ వడ్లకు బోనస్ ఇస్తానని చెప్పి హామీలను తుంగలో తొక్కి చేతులేత్తసారని తెలిపారు. రాకేష్‌రెడ్డి ప్రజా సేవ చేయాలని లక్ష్యంతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచారని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్, కంచర్ల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను

# పకడ్బందీగా అమలు చేయాలి



ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:** ఎం.ఎల్.సి. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే సెక్టార్ ఆఫీసర్లకు, టీములకు సూచించారు. సోమవారం ఆయన కలెక్టరేటు మీటింగ్ హాలులో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా సెక్టార్ ఆఫీసర్లకు, ఎఫ్ఎస్‌టీ, స్పెషల్ వీడియో టీమ్స్, ఎంసీసీ టీములకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 22, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 15 కలిపి మొత్తం 37 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించబడుతుందని, భువనగిరి చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. భువనగిరి డివిజన్ సంబంధించి 7784 మంది స్త్రీలు, 12421 మంది పురుషులు, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 5458 మంది స్త్రీలు, 8417 మంది పురుషులు కలిసి మొత్తం 34,080 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో మొత్తం 12 మంది సెక్టార్ ఆఫీసర్స్, 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 17 స్పెషల్ వీడియో టీములు, 17 ఎంసీసీ టీములు పర్యవేక్షిస్తాయని తెలియచేస్తూ ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండేలా సెక్టార్ ఆఫీసర్లు చూడాలని, బూత్ లెవెల్ ఆఫీసర్ల ద్వారా ఓటర్లకు పోల్ స్లిప్స్ పంపిణీ పూర్తి అయ్యేలా చూడాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు పోలింగ్ మెటీరియల్ సకాలంలో వెళ్లేలా, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి పోల్ అయిన మెటిరియల్ రిసెప్షన్ సెంటర్‌కు చేరుకునేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులు నిర్వహిస్తారని, పోలింగ్ రోజున పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని, పోలింగ్ కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా, ఉల్లాంఘనలు జరుగకుండా చూడాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలు తెలుపాలని, సాయంత్రం పోలింగ్ సమయం ముగిసే 4 గంటల లోపు పోలింగ్ కేంద్రం లోపలికి వచ్చిన వారందరూ ఓటు వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమించకుండా రాజకీయ పార్టీలు, అభ్యర్ధులు నిర్వహించే ర్యాలీలు, సభలు, సమావేశాలపై, బహుమతులు, కానుకలు, నగదు, మద్యం పంపిణీపై నిఘా టీములు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ప్రజాప్రాతినిథ్య చట్టం 1951లోని అన్ని నిబంధనలను పాటించాలని తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 52 మంది పోటీ చేస్తున్న ఈ ఎన్నికల్లో జంబో బ్యాలెట్ బాక్సు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డిఇజనల్ అధికారి అమరేందర్, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాధరెడ్డి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

### పెట్రోల్ కారులో డీజిల్ ఫిల్లింగ్..

# సబ్‌జైల్ బంక్ సిబ్బంది నిర్లక్ష్యం

## ఇదేమిటని ప్రశ్నించిన కస్టమర్‌పై దౌర్జన్యం

**మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త :** మిర్యాలగూడ పట్టణంలోని సబ్‌జైల్‌బంక్ సిబ్బంది పెట్రోల్ కారులో పెట్రోల్‌కు బదులుగా డిజిల్ ఫిల్లింగ్ చేసి ఇదేమిటని ప్రశ్నించిన కస్టమర్‌పై బంక్ సిబ్బంది దౌర్జన్యంగా ప్రవర్తించిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు బూర సురేష్‌గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇక్కడి సబ్‌జైల్ బంక్‌కు తన కారులో పెట్రోల్ పోయించుకునేందుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలో కారులో పెట్రోల్‌కు బదులుగా డిజిల్ నింపారన్నారు. లక్షల విలువైన తన కారులో పెట్రోల్‌కు బదులుగా డిజిల్ నింపడమే కాకుండా ఇదేమిటని ప్రశ్నిస్తే బంక్ సిబ్బంది తనపై దౌర్జన్యం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కొనుగోలు చేసిన పెట్రోల్ కారులో సుమారు మూడు లీటర్లకుపైగా డిజిల్ ఫిల్లింగ్ చేసిన కారణంగా కారు ఇంజన్ పంపు, నాజిల్స్ క్లీన్ చేసినప్పటికీ రిపేర్ సమస్యలు అవకాశం ఉందని ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరారు. ఇదే విషయమై మిర్యాలగూడ సబ్‌జైల్ సూపరింటెండెంట్ వివరణ ఇస్తూ కారులో పెట్రోల్ స్థానంలో డిజిల్ నింపిన విషయం తన దృష్టికి రాలేదని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గం అడవదేవులపల్లి గ్రామంలోని భాస్కర్‌రావు చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలనిమత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సోమవారం మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సొసైటి అధ్యక్షులు చెన్నబోయిన సైదయ్య మాట్లాడుతూ సర్వే నెంబర్ 59లో య 136.25 ఎకరాల్లో చెర్వు విస్తరించి ఉందన్నారు. కాగా చెరువు అనుకొని భూమి కలిగి ఉన్న కొందరు వ్యక్తులు చెరువు భూమి కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి



వెంటనే చెరువు అక్రమణ కాకుండా అడ్డుకోవాలని కోరారు. అయన వెంట చెవిటి సైదయ్యలున్నారు.

# సుస్థిర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### - కాంగ్రెస్ అబద్దపు హామీలతో గద్దెనెక్కింది

### - పట్టభధ్రులకు న్యాయం చేసేది బిజెపి పార్టీనే

హుజూర్‌నగర్‌టౌన్ మే 20 ప్రభాతవార్త

దేశంలో సుస్థిర పాలన, అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని బిజెపి జాతీయ కార్యవర్గసభు ్యలు, మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్ధానాలతో, అబద్ధా ల హామీలతో అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలలో ఒక్క ఉచిత బస్ ప్రయాణం తప్ప మిగతా హామీలు సక్రమంగాఅమలవుతున్నాయా అని సమాధానం చెప్పాలని కాంగ్రెస్ మం త్రులను ఆయన ప్రశ్నించారు. దేశంలో నరేంద్ర మోడీ పాలన ఆదర్శవంతంగా అన్ని వర్గాలను అభివృద్ధి చేసే విధంగా విజన్‌తో నడుస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఇక మనుగడ ఉండదని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం బిజెపి పోరాడుతుందన్నారు. నిరుద్యోగులు, పట్టభధ్రులు మోసపూరిత వాగ్ధానాలకు లొంగకుండా సమర్థవంతమైన నాయకత్వం,



పాలనకు మద్దతుగా బిజెపిపట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నల్లగొండ ఎంపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొబ్బా భాగ య్‌రెడ్డి, రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి, వరుణ్‌రెడ్డి, అంబళ్ల నరేష్‌గౌడ్, గుండెబోయిన వీరబాబు, బాల వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, ఇంటి రవి, పత్తిపాటి విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అమరుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షులు ఎస్‌కె.సైదా

హుజూర్‌నగర్‌రూరల్ మే 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో కా ంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు, అమరుల కుటుంబాలకు అండగా ఉంటుందని నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షులు ఎస్‌కె.సై దా అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ టౌన్‌హాల్ వద్ద ఉన్న తెలంగాణ అమరుడు సోమగాని భరత్ 11వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివా ళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన కుటుంబాలకు 250 గజాల ఇంటిస్థలం, నిర్మాణం చేయించి ఇస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న అన్ని కేసులను రద్దు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధితోపాటు



అమరవీరుల కుటుంబాలకు తగిన న్యాయం అందించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో గౌడ సొసైటి అధ్యక్షులు కృష్ణ, వల్లపుదాసు కృష్ణ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ ్య, నాయకులు కోలపూడి యోహాన్, సోమగాని నర్సింహగౌడ్, దారా బాబూరావు, జాన్‌సైదా, ఖాజామోయినుద్దీన్, బంటు సైదులుగౌడ్, ఇట్టిమళ్ల బెంజిమన్, మీరా పాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గుర్రై రెండు గేదెలు మృతి

పెన్‌పహాడ్,20మే,ప్రభాతవార్త:

మేత కోసం విడిచిపెట్టిన రెండు గేదెలు విద్యుత్ ఘాతానికి గుర్రై మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చిన్న సీతారాం తండా ఆవాసం పెద్ద సీతారాం తండ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు ,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బాణోతు నాగు, బానోతు సక్రాం వారికి ఉన్న గేదెలను వేసవికాలం కావడంతో మేత కోసం విడిచిపెట్టగా, విద్యుత్ అధికారుల



నిర్లక్ష్యంవల్ల 11 కెవి వైర్ గ్రామ శివారులో తెగిపడి ఉండటంతో ఆ వైర్ తగిలి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు లక్ష 50వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. విద్యుత్ అధికారులు తమకు నష్ట పరిహారం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన తహాశీల్దార్

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త



ఈనెల 27న జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు మిర్యాలగూడ తహాశీల్ధార్ హరిబాబు తెలిపారు. సోమవారం పట్టణంలోని అశోక్‌నగర్, తాళ్లగడ్డ, ఈదులగూడ, సుందర్‌నగర్‌లలోని పోలింగ్ కేంద్రాలను అయన సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను స్వయంగా అందజేశారు. అయన వెంట అయా పోలింగ్ కేంద్రాల బిఎల్‌ఓలున్నారు.




## ఎన్టీఅర్ ఫ్యాన్స్ అధ్వర్యంలో దుస్తుల పంపిణీ

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త



సినీ హీరో జూనియర్ ఎన్టీఅర్ 41వ జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలోని మహర్షి దయానంద సేవాశ్రమ ట్రస్ట్‌లో సోమవారం దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం అశ్రమంలో ఉన్న50మంది వృద్ధులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఅర్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులులాకా రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్టీఅర్ అభిమానులు సేవాదృక్పథంతో సాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇండ్ల గణేష్, బంటు రాజు, సలీమ్, ధర్మతేజ, ఉపేందర్, శ్రీను, శివశంకర్, రవి, నిలేష్, శోభన్, నవీన్, రాము, గని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ జాతర ఎమ్మెల్యే బిఎల్అర్ ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త



గ్రామ దేవతలను పూజించడం జాతరలు జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి సంప్రదాయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. సోమవారం దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెంగ్రామంలోజరిగిన గంగదేవర జాతరలో అయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలం వెంకన్న,అలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అలయ నిర్మాణానికి చైర్మన్ అర్ధికసాయం

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడ ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణానికి మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌రూ.1,54,116లు అర్ధికసాయం ప్రకటించారు. ఈ మేరకు సోమవారం అలయ నిర్మాణ కమిటి సభ్యులు చైర్మన్ భార్గవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామదేవతగా కొలుచుకునే ముత్యాలమ్మ అలయ నిర్మాణం భక్తులకు సౌకర్యవంతంగాచేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి అధ్యక్షులు కోలా సైదులుముదిరాజ్, కార్య నిర్వాహక అధ్యక్షులు బంటు సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, బంటు శ్రీనివాస్, లక్ష్మినారాయణ, వెంకన్న, దుర్గయ్య, శ్రీనివాస్, బిక్షం, సంజీవ్,రవి, యల్లయ్యముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి

### సంకినేని వెంకటేశ్వర్‌రావు



పెన్‌పహాడ్,20మే,ప్రభాతవార్త: నల్లగొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా అవగాహన కల్పించాలని,ఇంటింటి తిరిగి ప్రతి ఓటరును కలిసి బిజెపి అభ్యర్థిని గెలిపించవలసిందిగా అభ్యర్థించాలని కోరారు. 2014లో బిఆర్ఎస్‌కు 10 శాతం నాయకత్వంలేదని, కాంగ్రెస్‌పై వ్యతిరేకత ప్రజల్లో మొదలైందని అన్నారు. కాంగ్రెస్ కంటే బిజెపికే ఓటు వేయాలన్న ఆలోచన పార్లమెంట్ ఎన్నికల్లోనే కనిపించిందని,వచ్చే 8 రోజులు గ్ర్యాడుయేట్‌లను కోఆర్డినేషన్ చేసుకోవాలని ,ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా కృషి చేయాలని ,పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఖచ్చితంగా 400 సీట్లు సాధించబోతుందని తెలిపారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపిస్తే శాసన మండలిలో నిరుద్యోగ సమస్యలపై భారతీయ జనతాపార్టీ పక్షాన నిలదీస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్,మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు,మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి మధు, చెన్ను రమణారెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి కేసరి శోభారెడ్డి, జిల్లా నాయకులు తూముల సాయి, మండల నాయకులు రావర్తి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



త్రిపురారం,20మే,ప్రభాతవార్త: గ్రామాలలో పర్యావరణ పరిరక్షణతోపాటు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ అఅన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో వన నర్సరీలను పకడ్బంధీగా నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామీ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో ప్రస్తుతం చేస్తున్న ఉపాధిహామీ పనులలో వనరుల పెంపుతోపాటు లేబర్ రిపోర్టింగ్‌ను పెంచి పారదృకంగా పనులు చేపట్టాలన్నారు. విధులపట్ల ఎలాంటి అలసత్వం వహించకుండా అప్రమత్తంతో వ్యవహరిస్తూ వారి పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో స్మశానవాటికలు, వర్మి కంపోస్టు షెడ్లలో పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తడి పొడి చెత్తను వేరు చేయాలన్నారు.గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. సమస్యల పరిష్కారంలో గ్రామ ప్రత్యేక అధికారుల సహకారంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎంపివో కోడిరెక్క రాజేందర్,ఏపివో శ్యామల, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేసిన గౌటె లక్ష్మణ్

రాజాపేట ప్రభాతవార్త:



గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన బొల్లం రామయ్య కుటుంబానికి గౌటే లక్ష్మణ్ సోమవారం 50 కిలోల బియ్యం అందజేశారు. మిత్రులు ఏర్రగోకుల కృష్ణ, కూతురు లింగం, గుర్రం బాబు, గుర్రం శ్రావణ్, గౌటే రాజు, బాబు, కోయ రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్, గౌటే కృష్ణ, స్వర్గం బాలు, భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్, పుల్లంగారి వంశీ తదితరులు పాల్గొన్నారు. గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన వనం వెంకట నర్సు కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కేజీల బియ్యం అందజేశారు. కృష్ణ, లింగం, బాబు, శ్రావణ్, రాజుబాబు, రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్‌కు గ్లోబల్ ఐకాన్ అవార్డు

### అన్ని వర్గాల నుండి జెల్ల పరమేష్‌కు ప్రత్యేక ప్రశంసలు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సామాజికవేత్త, ఫౌండేషన్ వ్యవస్థాపకులు జెల్ల పరమేష్‌కి గ్లోబల్ ఐకాన్ అవార్డుతో సత్కరించారు. సోమవారం ఇట్టి అవార్డును ఆయనకు అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఆయన చేస్తున్న సామాజిక సేవను గుర్తించి రవీంద్రభారతిలో మంజునాథ ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ అవార్డు 2024 ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, దైవజ్ఞ శర్మ, సినీ హీరో సుమన్ తదితరులు పరమేష్‌ని సన్మానించి అవార్డు అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల వారు, అన్ని పార్టీ ప్రముఖులు, రాజాపేట మండల జర్నలిస్టులు అధ్యక్షులు ఉప్పల రమేష్, జెల్ల పరమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## సూర్యాపేట వార్త

# ఉపాధిహామీ పనుల పరిశీలన

### పిడి మధుసూదన రాజు

నూతనకల్,20మే,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సూర్యాపేట జిల్లా పిడి మధుసూదన రాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాది కూలీలు సమయపాలన పాటిం చాలన్నారు.అనంతరం నర్స రీలో గల మొక్కలను పరిశీలించి చూశారు.వర్షాకాలం సమీపిస్తున్నందున జరగబోయే పదవ హరితా హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సునీత, ఎపివో శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి శర్మ,ఈసి లక్ష్మయ్య,టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య,సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నర్సుల దినోత్సవం

నేరేడుచర్ల మే 20 ప్రభాతవార్త



నేరేడుచర్లలో సోమవారం ప్రపంచ నర్సుల దినోత్సవం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేం ద్రంలో వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సేవలందిస్తున్న నర్సులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంవైద్యాధికారి పున్న నాగిని, సూపర్ వైజర్లు బి.జయమ్మ, జిఎం.నర్సయ్య, వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మినరసింహారావు, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరు శ్రీనివాస్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మి ప్రసన్న, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, సోమప్ప ఆలయ అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, ఊట్కూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, తడకమల్ల పరమేశం, మాశెట్టి మోహన్, ఒరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నృసింహ స్వామి జయంతి ఉత్సవ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

వలిగొండ ప్రభాతవార్త: మండలంలోని వెంకటాపురం గ్రామంలోని మత్స్యగిరి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలో ఈనెల 22న శ్రీ నృసింహస్వామి జయంతి సందర్భంగా ఆలయంలో ఉదయం 8 గంటలకు 108 కలశాలతో అభిషేకం, 10 గంటలకు స్వామి కళ్యాణం, 11 గంటలకు లక్షపుష్పార్చన, మధ్యాహ్నం 12 గంటలకు పల్లకి ఊరేగింపు సేవ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో పాల్గొనాలని ఆయల కార్యనిర్వాహణ అధికారి ఎస్.మోహన్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నేరేడుచర్లలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు

- మంజూరైన నిధులు విడుదల కాకపోవడంతో పూర్తి కాని పనులు
- నూతన మున్సిపాల్టీలో కనిపించని అభివృద్ధి
- మంత్రి ఉత్తమ్ అభివృద్ధి పనులపై చొరవ చూపాలి

**నేరేడుచర్ల మే 20 ప్రభాతవార్త :** మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న నేరేడుచర్ల మున్సిపాల్టీగా ఏర్పాటు అయిన తర్వాత శరవేగంతో అభివృద్ధి చెంది ముఖచిత్రం మారి ఆదర్శ మున్సిపాల్టీగా ఏ ర్పడుతుందని భావించిన ప్రజలకు మంజూరైన నిధులు విడుదల కాక చేపట్టిన అభివృద్ధి పనులన్నీ అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. మున్సిపాల్టీ ఏర ్పడిన తర్వాత పట్టణ స్థాయిలో మౌలిక వసతులు అన్ని సమకూరాయని ఆశించిన ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడకపోగా ఇంటి పను ్నలు మాత్రంపెరిగాయని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వం 2018 సంవత్సరంలో నేరేడుచర్లను నూతన మున్సిపాల్టీగా ఏర్పాటు చేసింది. సుమారు రెండు సంవత్సరాలపాటు అధికారుల పర్యవేక్షణలో పాలన నిర్వహించి 2020 సంవత్సరంలో పాలకవర్గం ఎన్నికలు నిర్వహించారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, టియు ఎస్ఐడిసి నిధులు సుమారు రూ.30 కోట్లు విడుదల చేసి చేపట్టిన అభివృద్ధి పనులలో ఒక్క అభివృద్ధి పని కూడా నేటి వరకు పూర్తికాలేదు. నేరేడుచర్ల మున్సిపాల్టీలో ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రూ.15 కోట్లుమంజూరుకాగా స్థానిక జాన్‌పాడ్ రోడ్డు, రామాపురం రోడ్డు, పాత నేరేడుచర్ల రహదారులను విస్తరణ, సెంట్రల్ లైటింగ్, మురుగు కాలువల నిర్మాణం పనులు, హిందు స్మశాన వాటిక పనులు చేపట్టగా రహదారి విస్తరణ పనులలో ఇప్పటి వరకు కేవలం మురుగు కాలువల నిర్మాణం మాత్రమే పూర్తయింది. విద్యుత్ దీపాలు, డివైడర్, తారురోడ్డు నిర్మాణం పనులు ఇంకా పూర్తిస్థాయిలో జరగలేదు. అంతేగాకుండా తారు రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో గుత్తేదారు దుకాణాల ముందు కంకరవేసి నెలల తరబడి నిర్మాణం చేపట్టకపోవడంతో దుకాణదారులు, వినియోగదారులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వృద్ధులు, పిల్లలు దుకాణాలలోకి వెళ్లలేకపోతున్నారు. వాహనాలు వేగంగా వెళ్లిన సమయంలో పాదాచారు లపై, ప్రజలపై కంకరపడి ప్రమా దాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హిందు



నేరేడుచర్లలో అసంపూర్తిగా నిర్మాణంలో జాన్‌పహాడ్ రోడు



నిర్మాణం పూర్తికాని వైకుంఠదామం

స్మశానవాటిక నిర్మాణ పనులు కూడా 60శాతం మాత్రమే పూర్తి కావడంతో సక్రమంగా అంత్య క్రియలు నిర్వహించలేకపోతున్నామని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాత నేరేడుచర్లలో సుమారు రూ.కోటి తోన వైకుంఠదామం నిర్మాణ పనులు 70 శాతం మాత్రమే జరిగి నిలిచిపోవడంతో ప్రజలు ఉపయోగించుకోలేని పరిస్థితిలో ఉంది. మున్సిపాల్టీపరిధిలో ఈ మూడు రహదారుల విస్తరణ మెరుగైన సౌకర్యాలు అందుతాయని భావించిన ప్రజలకు నెలల తరబడి పూర్తి కాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాకుండా టియు ఎఫ్ఐడిసి నిధుల నుండి మరో రూ.15 కోట్లు మంజూరు కాగా స్థానిక మిర్యాల గూడ రోడ్ నుండి జాన్‌పహాడ్ రోడ్డుకు విద్యుత్ దీపాలు, జాన్‌పహాడ్ రోడ్ నుండి కోదాడ బైపాస్ రోడ్డుకు విద్యుత్ దీపాలు, మురుగు కాలువలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రహదారి నిర్మాణం, మిర్యాలగూడ రోడ్‌నుండి ఎన్‌టిఆర్ కాలనీ రహదారి నిర్మాణం, ఆర్ 3 కాలువ నుండి శిశుమందిర్ రోడ్డులో 6 కల్వర్టుల నిర్మాణం, పాత నేరేడుచర్ల, బట్టువానికుంట,డంపింగ్ యా ర్డులలో అభివృద్ధి పనులు, నర్సాయిగూడెం చెరువు అభివృద్ధి పనులు, టౌన్‌హల్ అభివృద్ధి, ప్రధాన రహదారి నుండి హిందు స్మశానవాటిక రహదారిలో విద్యుత్ దీపాల ఏర్పాటుకు నిధులు మంజూరైనా టెండర్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. చేపట్టిన అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకొని నిధులు విడుదల చేయించి పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**మున్సిపల్ ఏఈ వివరణ..**

అభివృద్ధి పనుల విషయాన్ని మున్సిపల్ ఏఈ స్వాతిని వివరణ కోరగా నిధులు విడుదలైన మేరకు పనులు చేయించామని, నిధులు విడుదలైన వెంటనే మిగిలిన ప నులు కూడా పూర్తి చేయిస్తామని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లామని పేర్కొన్నారు.

# ప్రపంచంలో అత్యంత శక్తివంతుడు నరేంద్ర మోదీ

- 130 కోట్ల దేశ జనాభాకు డిజిటల్ కరెన్సీ అలవాటు చేసిన ఘనత మోదీదే
- ఇందిరా గాంధీ నుండి రాహుల్ గాంధీ వరకు గరీబీ హటావో అంటూనే ఉన్నారు
- 12 కోట్ల మందికి సొంతింటి కల నెరవేర్చిన చరిత్ర మోడీది
- ఉచిత బస్సు ప్రయాణం తప్ప కాంగ్రెస్ హామీలు ఒకటి అమలు కాలే
- నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కరెంటు కోతలు కాలిపోయిన మోటర్లు
- రోజుకు 37 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తూ చరిత్ర సృష్టించారు మోదీ
- పట్టభద్రులంతా బీజేపి వైపు ఉన్నారు

మాజీ మంత్రి ఈటల రాజేందర్



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** నిర్మాణ రంగంలో భారతదేశాన్ని ప్రపంచంలో నేడు నెంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత నేడు ప్రపంఛంలోనే అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించబడుతున్నాడని, మాజీ మంత్రి ఈటల రాజేందర్ బీజేపీ పార్టీ జాతీయ నాయకులు బిఇ పాటిల్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసనమండలి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ విజయాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అమెరికా, రష్యాలు ఉండగా గత పది సంవత్సరాలుగా సుపిరపాలన అందిస్తున్న మోడీ నేడు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా గుర్తించబడ్డాడు అన్నారు. 1947 నుండి 2014 వరకు దేశంలో జాతీయ రహదారులు అధ్వానంగా ఉండేవని 2014 నుండి 2024 వరకు పదేళ్ల కాలంలో ప్రపంచం గుర్తించిన విధంగా భారతదేశంలో జాతీయ రహదారులు నిర్మించిన రికార్డు మోడీదే అన్నారు. గతంలో రోజుకి 11 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తే మోడీ పాలనలో రోజుకు 37 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించారన్నారు. గరీబీ హఠావో అని ఇందిరాగాంధీ నుండి మొదలుకొని నేడు రాహుల్ గాంధీ వరకు అంటున్నారే తప్ప వాళ్ళ హయాంలో పేదలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. దేశంలో 12 కోట్ల మందికి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత మోడీ ప్రభుత్వం అన్నారు. రూ.500, రూ.2000 నోట్లతో చిల్లరకు ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఫోన్ పే గూగుల్ పే ద్వారా నగదు బదిలీలు సులభతరం చేసిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అన్నారు. ఫోన్ పే, గూగుల్ పేలతో నగదు బదిలీలకు పదేళ్లు పడితే మోడీ పాలనలో భారతదేశంలో సగటు మహిళకు మూడు సంవత్సరాలు మాత్రమే పట్టిందని, నేడు మార్కెట్‌లో ఏది కొనుగోలు చేసిన ఇబ్బందులు లేకుండా ఫోన్ పే గూగుల్ పేలతో నగదు చెల్లింపులు చేస్తూ అభివృద్ధి చెందారన్నారు. భారతదేశం నుండి మెడిసిన్ చదవడానికి రష్యా ఉక్రెయిన్ దేశాలకు వెళ్లిన విద్యార్థులు అక్కడ యుద్ధంలో చిక్కుకుని ఇబ్బందులు పడుతుంటే ఇక్కడి తల్లిదండ్రుల ఆవేదన అర్థం చేసుకున్న ప్రధాని మోడీ ఆయా దేశాల అధ్యక్షులతో మాట్లాడి ఆ పిల్లలు భారతదేశానికి సురక్షితంగా వచ్చే విధంగా ఏర్పాటు చేశారన్నారు. దేశవ్యాప్తంగా స్వాతంత్రం వచ్చినాడు నుండి మూడు ఎయిమ్స్‌లను ఏర్పాటు చేస్తే నేడు మోడీ పాలనలో ఆ సంఖ్య 16కు పెరిగింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయాంలో 2జి స్కామ్‌లు లక్షల కోట్ల ప్రజాధనం దోపిడీ జరిగిందన్నారు. గతంలో దేశంలో రాష్ట్రంలో బాంబు పేలుళ్లతో శరీరాలు ముక్కలై అరాచక పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మోడీ పాలనలో పదేళ్లలో ప్రజలు భయభ్రాంతులకు లేకుండా శాంతియుతంగా జీవనం గడుపుతున్నారు. గతంలో దేశంలో జమ్మూ కాశ్మీర్, పంజాబ్, తెలంగాణలో హైదరాబాదులో జరిగిన హింసాత్మక చర్యలను ఆయన వివరించారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలో మాటలు కోటలు దాటాయే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం గత రెండు రోజుల నుండి నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, ఎక్కడికి వెళ్ళినా ప్రజలు కాంగ్రెస్ ఓటేసి తప్పు చేశామని అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు కాలిపోతున్న కరెంటు మోటార్లు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. బస్తాకు మూడు కేజీలు, నాలుగు కేజీలు తరుగు తీస్తూ రైతులను నష్టపరుస్తున్నారన్నారు. రూ.500 బోనస్ నీటి మూటగానే మిగిలిందన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిట్టల దొర మాదిరిగా ఆరు గ్యారెంటీలు 66 హామీలు 460 రకాల వాగ్దానాలు చేశారే తప్ప ఉచిత బస్సు ప్రయాణం తప్ప అమలైంది ఒక్కటి లేదన్నారు. ఆరు నెలలుగా దవఖానాల్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు లేక విలవిలలాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి మళ్లీ వసూళ్ల రాజ్యం తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ మళ్లీ పాత నైజంతో ఉందన్నారు. పట్టభద్రులు ఉద్యోగస్తుల రిటైర్డ్ ఉద్యోగులు ఆలోచించి బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్య రెడ్డి, కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, యాదా రమేష్, వంగవీటి శ్రీనివాసరావు, శ్రీలత రెడ్డి, బండారు కవిత రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా యాదగిరీషుని జయంతోత్సవాలు

మంత్రముగ్ధులను చేసిన వేదపండితుల మంత్రోచ్ఛరణాలు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు







**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారికి వైశాఖ శుద్ధ ద్వాదశ సోమవారంను పురస్కరించుకుని సోమవారం నుంచి బుధవారం వరకు శ్రీనృసింహా జయంతోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నారు. ఈ సందర్భంగా సోమవారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభం అయ్యాయి. సోమవారం ఉదయం స్వామి వారికి నిత్యారాధనల అనంతరం స్వస్తివాచనం, విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. అనంతరం లక్ష కుంకుమార్చన జరిపారు. తదుపరి స్వామి వారిని తిరువేంకటపతిగా అలంకరించి భక్తుల సందర్శన భాగ్యాన్ని కల్పించారు. తంతును ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, అర్చకులు, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవంగా జరపారు. వీరి మంత్రోచ్ఛరణాలకు భక్తులు మంత్రముగ్ధులై స్వామి వారిని కన్నులారీ వీక్షించి పునీతులయ్యారు. అదేవిధంగా ఏర్పాట్లను ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కరరావు, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు సమీక్షించారు. ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంకాలం శ్రీస్వామి వారి అంతరాలయంలో నిత్య సామూహిక పారాయణం, అనంతరం వేద మంత్రోచ్ఛరణాల మధ్య శ్రీనృసింహా జయంతి మహోత్సవంలో భాగంగా అంకురారోపణ, హవనం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పరవాసుదేవుడిగా అలకరింపజేసి గరుఢవాహనంపై తిరుమాఢ వీధులలో ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉత్సవాలను పాతగుట్ట ఆలయం నందు ఘనంగా నిర్వహించారు.

## హుజూర్ నగర్ వార్త

# రైతులకు సబ్సిడిపై విత్తనాలు అందించాలి

### రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం

హుజూర్‌నగర్‌టౌన్ మే 20 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపద్యంలో రైతులకు అవసరమైన జీలుగ, పెసలు, కందులు, వేరుశెనగ విత్తనాలు సబ్సిడీ ద్వారా అందించేందుకు వాటిని అందుబాటులో ఉంచాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం కౌలు రైతుల రాష్ట్ర కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం ఆద్వర్యంలో నాయకులు సోమవారం వ్యవసాయ కార్యాలయంలో ఏవో స్వర్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు మొదలు పెట్టే వర్షాకాలం రానుండటంతో సబ్సిడీపై ఎరువులను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు వ్యవసాయ పనులకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న తరుణంలో వ్యవసాయాధికారులు పంటలవివరాలు, సమాచారం అందజేస్తూ వారికి



సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రేపాకుల మురళి, పాశం వీరబాబు, ఇందిరాల లక్ష్మి, వెంకటి, వీరయ్య, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సిఐ జాకిర్ హుస్సేన్ దాతృత్వం

### ఓపెన్ ఐస్ సొసైటి ద్వారా పేద విద్యార్థులకు 75 కేజీల బియ్యం అందజేత

హుజూర్‌నగర్‌టౌన్ మే 20 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ పట్టణం అంబేద్కర్ కాలనీకి చెందిన హైద్రాబాద్ టాస్క్‌ఫోర్స్ సిఐగా పని చేస్తున్న షేక్ జాకిర్ హుస్సేన్ తన కుమారుడు రేహన్ పుట్టిన రోజు సందర్భంగా 75 కేజీల బియ్యాన్ని, అరబీ మదర్స హాస్టళ్లకు ఓపెన్ ఐస్ సొసైటి ద్వారా సోమవారం అందించారు. సీతారాంనగర్ కాలనీలో ఉన్న మసీదులో పేద ముస్లిం విద్యార్థులకు బీహార్



రాష్ట్రం నుంచి ఇక్కడకు వచ్చి అరబీ మదర్సా, ఉర్దు పాఠశాల నిర్వాహకులు సలీం, సర్ఫరాజ్‌లకు 25 కేజీల బియ్యం, అలాగే శ్రీనగర్ కాలనీలోని మదరాస్ జామితుల్ మూమినాత్ ఖాస్మియా బాలికల పాఠశాల నిర్వాహకులు అబ్దుల్ రహీం ఖాస్మికు 25 కేజీల బియ్యం, అలాగే మట్టపల్లి రోడ్డులో బైపాస్‌లో గల మదర్సా నిర్వాహకులు షేక్ మహ్మద్‌కు 25 కేజీల బియ్యం మొత్తంగా 75 కేజీల బియ్యంను ఓపెన్ ఐస్ సొసైటి సహకారంతో వారికి అందజేశారు. అంతేగాకుండా హైద్రాబాద్‌లోని శివసాయి ఫౌండేషన్ ద్వారా 200 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం కుమారుడి పుట్టినరోజు పురస్కరించుకొని సిఐ జాకిర్ హుస్సేన్ నిర్వహించడం జరిగింది. కుమారుడి పుట్టినరోజు పురస్కరించుకొని పేదల విద్యార్థుల కోసం అన్నదానం చేసిన సిఐ జాకిర్ హుస్సేన్ సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులు సులువ శ్రీనివాస్, షేక్ దస్తగిరి, లక్ష్మణ్, వల్లభదాసు కృష్ణ, పిల్లి శివశంకర్, కలాం,సంపత్‌కుమార్, దగ్గుపాటి రమేష్, చందు తదితరులు

# కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మే 20 ప్రభాతవార్త



నేడు హుజూర్‌నగర్‌లో జరిగే బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ సమావేశం పర్యటనను విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. పట్టణంలో సోమవారం జరిగిన బిఆర్‌ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ బైపాస్‌లో గల శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 5.30 ని.లకు కెటిఆర్ బిఆర్‌ఎస్ పార్టీ 27న జరిగే ఖమ్మం, వరంగల్, నలగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని ఈ సమావేశానికి పట్టభద్రులు, పార్టీ ముఖ్యులు హాజరై సమావేశం జయ ప్రదం చేయాలన్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్‌గౌడ్, నాయకులు శ్రీహరి, ఇరుగు పిచ్చయ్య, గుగులోతు కృష్ణనాయక్, కోట్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయాలు అమలు చేయాలి

మేళ్లచెరువు మే 20 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలో సోమవారం జరిగిన సిపిఎం మండల స్థాయి సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య పవిత్ర ఆశయాలు అమలు చేయాలని పిలుపునిచ్చారు. నిరుపేదలైన అర్హత గల తెల్ల రేషన్‌కార్డు లేని అన్నిపేద కుటుంబాలకు వెంటనే తెల్ల రేషన్‌కార్డు ఇవ్వాలని, నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇవ్వాలని, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామంలో గల అనేక నిరుపేద కుటుంబాల సమస్యల గురించిచర్చించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో శ్రీనివాస్, వెంకటరెడ్డి, అశోక్, శంభయ్య, రామారావు, కోటేశ్వరరావుతోపాటు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో నిరుపేద కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు

మేళ్లచెరువు మే 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వఅర్చనలు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు,గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్‌శాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధను ంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గిరిజన బాలుర సంక్షేమ కళాశాలలో 23న ఇంటర్ స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ

మేళ్లచెరువు మే 20 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల గిరిజన బాలుర సంక్షేమ కళాశాలలో ఇంటర్ ప్రథమ ఎంపిసి, బైపిసి గ్రూప్‌ల ప్రవేశం కోసం ఈనెల 23వ తేదీన స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ చేపడుతున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ పి.మురళి సోమవారం తెలిపారు. 2024లో 10పాసైన విద్యార్థులు మాత్రమే ఒర్జినల్ సర్టిఫికెట్లు వాటి సంబంధించి 2 జిరాక్స్ కాపీలు, 4 పాస్‌పోర్ట్ ఫొటోలతో అవంతీపురం కళాశాలలో జరుగు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొని తమ తమ సీట్లు పొందాలని కోరారు.

# పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తాం

మేళ్లచెరువు మే 20 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 1998-99 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పులువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మన రామాపురం గ్రామంలో ప్రతిఇంటి నుంచి ఒక ఉన్నత ఉద్యోగి కావాలని పిలుపునిచ్చారు. రామాపురం గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, వెంకటరెడ్డి, సైదయ్య, ప్రసాద్, రవి, లక్ష్మినారాయణ, శ్రీను, నరేష్, కళావతి, అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల మే 20 ప్రభాతవార్త



నేరేడుచర్లలో సోమవారం జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలను జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు పాల్వాయి రమేష్ కేక్ కట్ చేశారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు పాల శ్రీను, కొమరాజు నరేష్, పడిశాల భిక్షం, యడవెల్లి వినయ్, వినోద్, సైదులు, ఇంజమూరి చంటి, మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కావాల్సింది ధిక్కార స్వరాలు



**తుంగతుర్తి, మే 20 ప్రభాతవార్త:** తెలంగాణకు కావాల్సింది ధిక్కార స్వరాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని అధికార స్వరాలు కాదు అని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మట్టపల్లి వెంకట్ అన్నారు. వరంగల్ - ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామన్య రైతు కుటుంబంలో జన్మించారని ప్రతిష్టాత్మక సంస్థ బిట్స్ పిలానీలో విద్యాభ్యాసం చేశారని పేర్కొన్నారు. రాకేష్ రెడ్డికే తొలి ప్రధాన్యత ఓటు ఈనెల 27న జరిగే ఎమెల్సీ ఉప ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారని అన్నారు. రాకేష్ రెడ్డి అద్భుతమైన వాగ్ధాటితో పాటు పోరాట పటిమ ప్రజా సమస్యలపై ప్రశ్నించేతత్వం కలిగిన వ్యక్తి అన్నారు. సమకాలీన రాజకీయ అంశాలపై ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తా పత్రికల్లో రాకేష్ రెడ్డి ఆర్టికల్స్ రాశారని తెలిపారు. విద్యార్థి నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల హక్కులపై టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొని గళం విప్పిన నేత రాకేష్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో వరదలు వచ్చినప్పుడు కరోనా మహమ్మారి సమయంలో ప్రజలకు అండగా నిలిచి తన వంతు సహాయాన్ని అందిచారని అన్నారు. ఉన్నత విద్యావంతుడు ప్రశ్నించేతత్వం కలిగిన రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల గొంతుకగా నిలిచి నిరుద్యోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తారని కోరారు.

# లీగల్ మెట్రోలజీ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులో ఆకస్మిక తనిఖీలు

**కొండమల్లేపల్లి, మే 20 ప్రభాతవార్త:**





ప్రపంచ మెట్రోలజీ డే సందర్భంగా నల్లగొండ జోన్ అసిస్టెంట్ కంట్రోలర్ కె. సిద్ధార్థ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి పి.రామకృష్ణ ఆధ్వర్యంలో నల్లగొం జిల్లాలోని దేవరకొండ కొండమల్లేపల్లిలో గల పలు పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం వినియోగదారులకు అవగాహన కల్పించారు. నల్లగొండ ఇన్స్పెక్టర్ వి.శ్రీనివాస్ నల్లగొండ పట్టణంలోని పలు దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఐరన్ హార్డ్వేర్, సిమెంట్ వ్యాపారస్తులపై ప్యాకెజింగ్ రూల్స్ ఉల్లంఘించినందుకు గాను 12 కేసులు నమోదు చేయడం జరిగిందని అంతేకాకుండా వ్యాపారస్తులు అమ్మే వస్తువులపై మ్యానుఫ్యాక్చరింగ్ అడ్రస్, రిటైల్ ప్రైస్, నెట్ క్వాంటింటీ, మ్యానుఫ్యాక్చరింగ్ డేట్, బెస్ట్ బిఫోర్ వంటి ప్యాకేజింగ్ నిబంధనలు పాటించకపోతే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ పి.రామకృష్ణ హెచ్చరించారు. పెట్రోల్ బంక్ వ్యాపారస్తులు వినియోగదారుల కోరిక మేరకు అక్కడిక్కడే 5లీటర్ల క్యాంతో వారి సమక్షంలో డెలివరీలు చెక్ చేసి చూపి ంచాల్సిందిగా ఈ సందర్భంగా వారు తెలిపారు.

# మట్టపల్లి కళ్యాణోత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్ష

**మఠంపల్లి మే 20 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేటి నుండి ఈనెల 26 వరకు జరగనున్న తిరు కళ్యాణోత్సవాల నిర్వహణపై సోమవారం హుజూర్‌నగర్ ఆర్డీవో వి.శ్రీనివాసులు మట్టపల్లి ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో వివిధ శాఖల అధికారులు, ఆలయ పాలక మండలి సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి తిరు కళ్యాణోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా అధికారులు అ ప్రమత్తంగా ఉండి కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించాలని భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అన్నారు. భక్తులకు మంచినీటి సౌకర్యం, ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు, క్యూ లైన్ల ఏర్పాటు, ప్రసాద విక్రయాల వద్ద ఎక్కువ మొత్తంలో కౌంటర్ల ఏర్పాటు తదితర అంశాలతోపాటు ఆలయ ప్రాంగణంలో



నిర్వహిస్తున్న వివిధ కులాల అన్నదాన సత్రాలలో మంచినీటికి ఇబ్బంది లేకుండా మిషన్ భగీరథ ట్యాంకుల నుండి, ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా, పైపులైన్‌ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, కలుషితం లేకుండా మంచినీటిని అందించాలని కోరారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల సౌకర్యానికై పోలీస్ సిబ్బందిని నియమించాలని, వాహనాల పార్కింగ్, కళ్యాణ వేదిక వద్ద భక్తులు తొక్కిసలాట లేకుండా కళ్యాణాన్ని తిలకించేందు కు కళ్యాణం సందర్భంగా పోలీస్ బందోబస్త్, క్యూ లైన్ల వద్ద, ప్రసాద విక్రయ కౌంటర్ల వద్ద పోలీస్ సిబ్బందిని ఉంచాలని కోరారు.

# ధాన్యాన్ని దిగుమతి చేసుకోలేమని చేతులెత్తేసిన మిల్లర్లు

## -లబోదిబోమంటున్న అన్నదాతలు

**భువనగిరి ప్రభాతవార్త:** దిగుమతి చేసుకోవడానికి మిల్లుల్లో గోదాం సామర్థ్యం లేదని ఏకంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని రైస్ మిల్లుర్లు ధాన్యం దిగుమతి చేసుకోలేమంటూ చేతులెత్తేశారు. వాస్తవంగా గత 15 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో తుకాలు వేసిన బస్తాలు ఎగుమతికి నోచుకోక కల్లాల్లోనే నిలిచిపోయాయి. తమ మిల్లులో ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలనికి కావాలసిన ధాన్యం నిల్వ సామర్థ్యం ఇప్పటికే నిండిపోవడంతో తము ధాన్యాన్ని రేపటి నుంచి దిగుమతి చేసుకోలేకపోతున్నామంటూ యాదాద్రి జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు ఏకంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు. యాదాద్రి జిల్లా పరిధిలో 39 రైస్ మిల్లులు ఉన్నాయి. వీటి పరిధిలో మూడు లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే నిల్వ చేసే అవకాశాలు ఉన్నప్పటికీ ఇప్పటికే అదనంగా మరో రెండు లక్షల 40వేల మెటీరియల్ను ధాన్యాన్ని మిల్లులలో దిగుమతి చేసుకున్నామని, ప్రస్తుతం మిల్లుల్లో సామర్థ్యం లేకపోవడంతో ధాన్యాన్ని దిగుమతి చేసుకోలేకపోతున్నట్లు రైస్ మిల్లర్ అసోసియేషన్ సంఘం ప్రతినిధులు మార్త వెంకటేశం, కోట మల్లారెడ్డి, గౌరిశెట్టి అశోకులు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొనడం గమనార్హం. ఇది ఇలా ఉండగా 2023-24 రబీ పంటకాలంలో సుమారుగా 1 లక్ష 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులో దిగుమతి చేసినట్లు సమాచారం. 2023-24 రబీ పంట కాలంలో సుమారుగా రెండు లక్షల ఇరవై వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం జరిగిందని మిల్లర్లు పేర్కొంటున్నారు.. మిల్లుల కెపాసిటీ మాత్రం కేవలం మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే నిలువ చేసుకునే సామర్థ్యం కలిగి ఉంది. ఇప్పటికే అదనంగా మరో రెండు లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని మిల్లర్లు వాపోతున్నారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

## నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో రవీందర్

**కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం బర్లగూడెం పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.కూలీలు, ముఠామేస్త్రిల భాగస్వామ్యంతో చెరువులు, చెక్ డ్యాంలలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి.సుమారు 500 మంది కూలీలు పనుల్లో పాల్గొంటున్నారు.అట్టి పనులను ఎంపీడీవో జి.రవీందర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

# గొర్రెల పెంపకం దారుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించాలి

**కామేపల్లి, మే 20 ప్రభాతవార్త :**



నాలుగు రోజుల కింద కలుపు మందు చల్లిన చేనులో మేత కోసం వెళ్ళిన 200 గొర్రెలు తిని మృత్యువాత పడ్డాయని, దాదాపు రూ.30 లక్షల విలువగల జీవాలు కోల్పోయి కేవలం గొర్రెలవృత్తిపై ఆధారపడి జీవించే కుటుంబాలు వీధిలో పడ్డాయని ప్రభుత్వం వెంటనే అత్యవసర ఆర్థిక సాయం ప్రకటించి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి ఆదుకోవాలని డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ నాలుగు రోజుల క్రిందట తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో పది రోజుల కింద పెసర చేనుకు కలుపు మందు కొట్టిన సంగతి తెలియక గొర్రె మేయడం వలన వలన 200 గొర్రెలు మృత్యువాత పడి, 300 గొర్రెలు అస్వస్థకు గురయ్యాయని, ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి పరిహారం వచ్చే విధంగా ఆ కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని యాదవ్ హామీ ఇచ్చారు. గతంలో సిఎం వైయస్ ప్రతి గొర్రెకు ప్రభుత్వం ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించే వారిని, ఆ పథకం అమల్లో ఉన్నట్లయితే గొర్రెల పెంపకం దారుల జీవితాల్లో వెలుగులుగా ఉండేవని, ఆ పథకాన్ని మళ్లీ పునరుద్ధరించి ప్రతి గొర్రెకు ఉచితంగా బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనగం కోటేశ్వరరావు, అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, నూకల సైదులు చల్లగుండ కృష్ణయ్య, నిమ్మల పుల్లారావు, బోబోలా లక్ష్మణరావు, పుల్లారావు, కోరం జానకిరామ్ పాల్గొన్నారు.

# మర్రిగూడ ఎంపిపిగా గండికోటకే పట్టం రంగం సిద్ధం

..మా సార్ మాటే మాకు శిరోధార్యం

..కాంగ్రెస్ ఎంపిటిసిల ఏకాభిప్రాయం



*మర్రిగూడ,20మే,ప్రభాతవార్త:* తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణను మర్రిగూడ ఎంపిపిగా ఎన్నుకునేందుకు రంగం సిద్ధమైంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడినడ రాజగోపాల్‌రెడ్డి సారు మాటే మాకు శిరోధార్యం అని కాంగ్రెస్ ఎంపిటిసిలు ఏకాభిప్రాయం వెలిబుచ్చినట్లు సమగ్ర సమాచారం. జిల్లా పరిషత్ సీఈవో జారీ చేసిన ఆదేశానుసారం ఈ నెల 24న ఎంపిటిసిలు మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం కానున్నారు. ఎంపిపి మెండు మోహన్ రెడ్డి అవిశ్వాసంతో ఖాళీ అయిన పదవి భర్తీ చేయడం కోసం ఎంపిటిసిలు నూతనంగా ఎంపిపిని ఎన్నుకునేందుకు ఇటీవల ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని ఆశ్రయించినట్లు తెలిసింది. టిఆర్ఎస్ పార్టీలో అవమానానికి గురైన తిరుగండ్లపల్లి ఎంపిటిసితో సహా శివన్నగూడ, దామర భీమనపల్లి, అంతంపేట ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అంతకు ముందు ఉన్న కాంగ్రెస్ ఎంపిటిసిలు రామ్‌రెడ్డి పల్లి, లెంకలపల్లి, ఖుదాభక్షుపల్లి, కాంగ్రెస్ ఎంపిటిసిలు మొత్తం ఏడుగురు కలిసి ఎంపిపిగా గండకోట రాజమణి హరికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ఈ నెల 24న సమావేశం కానున్నారు. ఎమ్మెల్యే అండదండలతో పూర్తి విశ్వాసంతో కాంగ్రెస్ ఎంపిటిసిలు ఏడుగురిలో తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణను ఎంపిపిగా ఎన్నుకోవడం కోసం రామ్‌రెడ్డిపల్లి ఎంపిటిసి వెన్నమనేని శోభ రవీంద్రర్‌రావును ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్వయంగా ఆదేశించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో ఎంపిపిగా మెండు మోహన్‌రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అప్పట్లో అధికార ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. సంవత్సరం క్రితం తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గండికోట హరికృష్ణకు రాజకీయ, ఆర్థిక సంఘ బలం ఉన్నట్లు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమాచారం సేకరించి ఎంపిపిగా ఎన్నుకోవడంకోసం అన్ని విధాలుగా అర్హతలు కలిగి ఉన్న గండికోటను తమ కాంగ్రెస్ ఎంపిటిసిలకు తెలియజేసినట్లు విశ్వసనీయ సమాచారం.

## మానవత్వం చాటిన గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్

..డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూరు,20మే,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ 6వ వార్డులో ఆదివారం రాపోలు సాంబమ్మ అనే నిరుపేద మహిళ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు వారి ఆర్థిక పరిస్థితులు, స్థితి గతులు తెలుసుకుని వారి కుటుంబానికి 50 కెజిల బియ్యం, నిత్యావసర సరుకులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పున్న భిక్షమయ్య, రావిరాల రాజేంద్ర ప్రసాద్, తిరందాసు నందు, ఏలె సుధాకర్, సరికొండ వెంకన్న, రుద్ర యాదగిరి, గుర్రం అంజయ్య, జూలూరు వెంకటేశ్వర్లు, సంగిశెట్టి సాయి, బోడ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

...గునమోని కొండల్ యాదవ్

*చింతపల్లి,20మే,ప్రభాతవార్త:* కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ చింతపల్లి మండల కోశాధికారి ,మాజీ ఎంపిటిసి గునమోని కొండల్ యాదవ్ అన్నారు. మల్లన్నకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలుపుకు సహకరించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే గొంతుకు నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి ,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు పెట్టిన నిజమైన



జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ గుర్తించి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయమని, దీనిలో భాగంగా ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో చింతపల్లి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పని చేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసే విదంగా సహకరించాలని కోరారు.

## డ్రైనేజీ సక్రమంగా లేక అస్తవ్యస్తం

*మునగాల ప్రభాతవార్త:*



మునగాల మండల కేంద్రంలో డ్రైనేజీ సక్రమంగా లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకెళ్తే ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే దారిలోనే డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు పారిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడం గమనార్హం. పారిశుద్ధ్య పనులపై డ్రైనేజీ పనులపై అధికారులు ఎప్పటికప్పుడు రోజువారి రిపోర్ట్ అందిస్తున్న క్రమంలో ఈ దుస్థితి దాపరించడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులే మండల కేంద్రాన్ని పట్టించుకోవడంతో గ్రామాల పరిస్థితి ఎంత అగమ్య గోచరంగా ఉంటుందని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు సమస్యపై దృష్టిసారించి పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

*నడిగూడెం,మే20, ప్రభాతవార్త :*




ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఆయనకే ప్రోగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ మద్దతు తెలుపుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రొగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. రాష్ట్రంలో పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించడంలో తీన్మార్ మల్లన్న ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. జర్నలిస్టు రంగంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న మల్లన్న వాటిని అధిగమనించి ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించుకున్నందున గెలిపించుకోవాలని అన్నారు. ప్రజాసమస్యలపై పోరాడే ఆయన గెలుపుకు జర్నలిస్టులు అంతా కృషి చేయాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

*నడిగూడెం,మే20, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి దేవస్థాన 6వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూల విరాట్‌లకు పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గత 6 సంవత్సరాలుగా వార్షికోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమం ముగిసింది.



## గుర్రంపోడ్ మసీద్‌కు లక్ష రూపాయల విరాళం అందజేత

*గుర్రంపోడ్, మే 20, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల కేంద్రంలోని మసీద్‌లో మౌలానా ఇంటి నిర్మాణం కోసం ఆదివారం వికెఆర్ కన్‌స్ట్రక్షన్ అదినేత కాంగ్రెస్ జిల్లా నాయకులు వెలగపూరి కరుణాకర్‌రావు లక్ష రూపాయల విరాళం చెక్కును గుర్రంపోడ్ మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా సమక్షంలో మసీద్ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మస్జీద్ కమిటి సభ్యులు వెలగపూరి కరుణాకర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వెలగ పూరి కరుణాకర్‌రావు మాట్లాడుతూ గుర్రంపోడ్ మండల వ్యాప్తంగా సమాజ అభివృద్ధి కోసం జరుగుతున్న పనులకు సహకారం అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అక్బర్ మౌలానా, ఖాజీ సాహెబ్, మౌలానా షేక్ రిజ్వాన్, కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన కిరణ్, మాజీ సర్పంచ్‌లు రావుల పాటి భాస్కర్, విజయ్, సత్తార్, మైనార్టీ నాయకులు షేక్ ఖాసీం, ఎండి సులేమాన్, సర్వర్, ఖలీల్, నిరంజన్, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## హాశిష్ మత్తు మందుతో పోలీసులకు పట్టుబడిన అంతర్ రాష్ట్ర స్మగ్లర్

*వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:*



అతి ప్రమాదకరమైన హాశిష్ మత్తు మందును స్మగ్లింగ్‌కు పాల్ప డుతున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్‌ను మట్టేవాడ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నింధితుడు నుండి సుమారు రూ.4,50,000 విలువైన తొమ్మిది వందల గ్రాముల గంజాయి ఆకుతో తయారు చేసిన హాశిష్ మత్తు పదార్థాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు అంతర్ రాష్ట్ర స్మగ్లర్ కాకినాడా జిల్లా, ఏలేశ్వరం ఎర్రవరంకు చెందిన చింతల వెంకట రాజు అలి యాస్ బాబీ, వయసు 34, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థంతో హంట్ రోడ్‌లోని ఏడు మోరిల ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో మట్టేవాడ పోలీసులు తెలంగాణ నార్కోటిక్ అనాలాసిస్ విభాగం అధికారులతో కల్సి మత్తు పదార్థంను విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా నిందితుడి వద్ద నిషేధిత మత్తు పదార్థం హాశిష్ గుర్తించిన పోలీసులు పంచుల సమక్షంలో మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకొని నింధితుడిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# వస్తా కొండూరులో వరి ధాన్యాన్ని వేగవంతం చేయాల్సిందే

## సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరిన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*

వస్తా కొండూరు గ్రామంలో పేరుకపోయిన దాన్ని రాశులను తక్షణమే కొనుగోలు చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. సోమవారం అయిన గుండాల మండల వస్తా కొండూరు గ్రామంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రోజుల తరబడి ధాన్యం తూకాలకు నోచుకోకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ధాన్యం మొలకెత్తే ప్రమాదం దాపురించిన తమ గోడు పట్టించుకునే నాధుడే కరవయ్యారని పలువురు రైతులు జిల్లా జడ్పీ చైర్మన్ ముందు కన్నీళ్లపర్వతం అయ్యారు. తక్షణమే స్పందించిన జడ్పీ చైర్మన్ వస్తా కొండూరు కొనుగోలు కేంద్రంలో చోటుచేసుకుంటున్న ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతో పాటు చోటు చేసుకుంటన్న అవకతవకలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా కోరారు. ఈ గ్రామంలో సుమారుగా 30 లారీల ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి తెచ్చి నెలల తరబడి తూకాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్న పట్టించుకోవడం లేదంటూ జడ్పీ చైర్మన్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. దీనికి స్పందించిన కలెక్టర్ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని సకాలంలో తూకాలు వేయడం ఒక ఎత్తు అయితే తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేయలేక మరోవైపు అయితే పంపిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు సవాలక్ష కొరివిలు పెడుతున్నారని పలు వురు రైతులు జడ్పీ చైర్మన్‌కు వివరించగా



సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యాదాద్రి జిలాల్లోనే అత్యధికంగా గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో ధాన్యాన్ని తూకం వేయాల్సిన పరిస్థితి నెలకొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పట్టించుకోవడం లేదంటూ ఆయనే ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో రాజకీయ పక్షపాతం చూపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణ రెడ్డి, మండల పరిషత్ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్ రెడ్డి, నాయకులు పిట్టల పూర్ణచందర్, శ్రీనివాస్ రెడ్డి, రాగం సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే కృష్ణ హరే రామ నామార్చన

## ప్రసాద దాతలు గట్టు సదానందం పద్మ దంపతులు

*రాజాపేట ప్రభాతవార్త:*



గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసు పల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో



నంగునూరు సోమయ్య, నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, కాసోజు బ్రహ్మచారి, రావి శంకర్, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆయల(మఠం) అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, చామకూర అరుణ, అమృత, శ్రీవాణి మణెమ్మ, అబ్బోజు రాధమ్మ, ఊట్కూరు మాధవి, మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్, భూమిక, కనిఇష్క భోగ లత, నారిశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. సిద్దిపేటకు చెందిన దాత గట్టు సదానందం పద్మావతి పుణ్య దంపతులు కిరణ్, స్వాతి కుటుంబ సభ్యులు ప్రసాద దాత ప్రసాదం అందజేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. వచ్చేవారం ఎడ్ల బాలలక్ష్మి, డాక్టర్ పుసునాల శివహరి, రమణలు ప్రసాదం అందజేయనున్నట్లు ప్రకటించారు.

# ప్రైవేటు మెటర్నరి ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలు చేయాలి

## డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోధ

*వలిగొండ ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని ప్రైవేటు మెట్నరరీ ఆసుపత్రులలో మొదటి కాన్పులో తప్పని సరిగా నార్మల్ డెలవరీలు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద అన్నారు. డీఎంహెచ్ఓ ఆదేశానుసారం ప్రభుత్వ నిబంధనలను పాటించడానికి ఆసుపత్రులను తనిఖీ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రైవేటు మెటర్నరి ఆసుపత్రులలో ముఖ్యంగా ఆపరేషన్‌లు చేయాలని, ప్రజలను భయబ్రాంతులకు గురి చేసి డబ్బులు గుంజుతున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ప్రైవేటు ఆసుపత్రులలో మొదటి కాన్పులో నార్మల్ డెలివరీ చెపట్టాలని, పేషంట్ యొక్క కేశీటు తప్పని సరిగా నమోదు చేయాలని, మొదటగా సొటీసులు జారీ చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా



ఆసుపత్రులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరిక్షలు చేపట్టినట్లయితే డాక్టర్ రామకృష్ణ, ఎంసీఈ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త



# ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి


*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడం వలన వర్షాలు పడి తీవ్రంగా రైతులు నష్టపోతున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఏ గ్రేడ్ రేటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయ్యాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎతుత్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చొక్కా రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాళభైరవ, రాములు, భువనగిరి మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మానిక్యం రెడ్డి, పట్నం కిట్టు, దిలీప్, వెంకటేష్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డిని కలిసిన కంతుల శంకర్

*ఆలేరు,ప్రభాతవార్త:*



కేంద్ర మంత్రి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ ఆదివారం నాంపల్లి హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశం భాగంగా కిషన్ రెడ్డిని కలిశారు. ఈసం దర్భంగా ఆలేరు నియె าజక వర్గంలో ఎమ్మెల్సీ పట్టబద్రులు ఓటర్ల ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకుని బీజేపీ అభ్యర్థి గుజ్జల హేమేందర్ రెడ్డి పట్టా బద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలికి పంపించేందుకు కృషి చేయాలని యువ మోర్చా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు.

# సుబ్బారి సత్తయ్య సేవలు చిరస్మర్నియం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



గ్రామీణ జిల్లా అధ్యక్షుడు సుబ్బారు సత్తయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మామ అగు సుబ్బరి సత్తయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, వైద్యుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి, ఉపాధ్యక్షుడు కసిరబోయిన బాలయ్య, తొమ్మేటి అప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.